## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 02 సంచిక : 355 సోమవారం, మార్చి 18, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల : 2




## సీఎంగా నిబద్ధతతో పనిచేశా.. ఇక రాజకీయం చూపిస్తా: సీఎం రేవంత్

హైదరాబాద్: గత ఏడాది డిసెంబర్ 3న తెలంగాణలో ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారని, స్వేచ్ఛకు మించింది ఏదీ లేదని నిరూపించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిజాంను తరిమికొట్టిన చరిత్ర ఉన్న తెలంగాణ మళ్లీ అలాంటి రాజరిక పోకడలు అవలంబించిన కేసీఆర్‌కు బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నిర్వహిఓచిన మీట్ ది ప్రెస్‌లో రేవంత్ మాట్లాడారు. 'మా ప్రభుత్వం వంద రోజుల పాలన పూర్తైంది. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. నిన్నటిదాకా సీఎంగా నిబద్ధతతో పనిచేశా. ఇక పార్టీ అధ్యక్షునిగా నన్ను చూస్తారు. ఎన్నికల నగారా మోగినందున ఎన్నికల్లో నా రాజకీయ రూపం చూస్తారు. సీఎంగా వందవ రోజు ఒక గేట్ ఓపెన్ చేశా. అవతల వర్గం ఖాళీ అయితే గేట్లు మూసినా తెరచినా ఒక్కటే. ప్రభుత్వాన్ని పడగొడతామంటే చూస్తూ ఊరుకుంటానా. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నారు పెద్దలు కొట్టకుండా ఊరుకుంటామా. యువకుల ఆత్మబలిదానాలతో సమైక్య పాలన నుంచి విముక్తి పొంది ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో కేసీఆర్ రాజరికపోకడలను మళ్లీ తీసుకువచ్చారు. తన వారసులే ఆధిపత్యం చెలాయించాలని కోరుకున్నారు. కేసీఆర్ నిజాం నకలునే మళ్లీ చూపించాడు. ప్రశ్నిస్తే అణచివేయాలనుకున్నాడు. తిరుగుబాటు చేసినవారందరినీ అణచివేశాడు. దీంతో ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ పరిపాలనను తీసుకువచ్చారు. ధర్నాచౌక్ వద్దు అన్న వారిని కూడా ధర్నా చేసుకోనిచ్చిన ప్రభుత్వం మాది. ప్రగతిభవన్ కంచెలు బద్దలు కొట్టి ప్రజలకు ప్రవేశం కల్పించాం. ముఖ్యమంత్రి సహా మంత్రులందరూ ప్రజలకు అందుబాటులో ఉన్నారు. సామంతులలాగా అధికారం కొద్ది మంది అధికారుల చేతిలో పెట్టకుండా అధికారులందరికీ పాలనలో స్వేచ్ఛను కల్పించి పారదర్శకతను తీసుకువచ్చాం. ఉద్యమంలో మాట్లాడిన మాటలను మర్చిపోయి కేసీఆర్ తెలంగాణ సంస్కృతిని చెరిపే ప్రయత్నం చేశారు. మేం వచ్చిన తర్వాత జయజయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా మార్చి తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు చేశాం. ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉచిత బస్సు తీసుకువచ్చి, ఆరోగ్య శ్రీ పరిమితి పెంచాం. గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చాం. తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరి కమిషన్(ఈఆర్సీ)లో కేసీఆర్ నాటిన గంజాయి మొక్క ఒకటి గృహజ్యోతి డబ్బులు ముందే డిస్కంలకు ఇవ్వాలని ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది. ఇచ్చిన వ్యక్తి ఇంటి పేరు కూడా తన్నీరు. ఈ తన్నీరుకు గతంలో రైతులకు ఉచిత విద్యుత్ డబ్బులు కేసీఆర్ ముందే ఇచ్చాడో లేదా తెల్వదా. ఈ గంజాయి మొక్కలన్నింటిని సమూలంగా పీకేస్తాం' అని రేవంత్ హెచ్చరించారు.



## ఈడీ విచారణ.. ఎమ్మెల్సీ కవితతో కేటీఆర్, హరీష్‌రావు భేటీ

న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ కస్టడీలోకి తీసుకున్న నేపథ్యంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంరెడ్డి తదితరులు ఆదివారం ఢిల్లీకి వెళ్లారు. సాయంత్రం ఈడీ కార్యాలయానికి హరీష్ రావు, కేటీఆర్, కవిత భర్త అనిల్, అడ్వకేట్ మోహిత్ రావు చేరుకున్నారు. వీరంతా కవితతో గంటపాటు భేటీ కానున్నారు. కాగా ఈడీ కస్టడీలో ఉన్న సమయంలో ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి 7గంటల వరకు కుటుంబ సభ్యులను కలిసేందుకు కోర్టు అనుమతిచ్చింది. కవితతో భేటీ అనంతరం న్యాయవాదులు, నిపుణులతో కూడా మాట్లాడుతారు. తదుపరి చేపట్టాల్సిన చర్యలపై ఒక నిర్ణయానికి వస్తారని తెలుస్తోంది. న్యాయపరంగా ఎలా ఎదుర్కోవాలన్నదానిపైనే వీరు ప్రధానంగా దృష్టిసారించనున్నారు. ఇక కాగా ఢిల్లీ మద్యం పాలసీ మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను శుక్రవారం సాయంత్రం ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. శనివారం ఉదయం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఆమెను హాజరుపరిచారు. ప్రత్యేక న్యాయమూర్తి ఎంకే నాగ్ పాల్ ఎదుట హజరు పరిచారు. కవిత తరపు న్యాయవాదులు, ఈడీ తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. వాదనల అనంతరం ఈనెల 23వరకు కోర్టు ఈడీ కస్టడీ విధించింది. ఆరోజు మధ్యాహ్నం తిరిగి కవితను కోర్టులో హాజరుపర్చాలని అధికారులను కోర్టు ఆదేశించింది. కోర్టు తీర్పుతో కవితను కస్టడీలోకి తీసుకున్న ఈడీ అధికారులు.. తమ కేంద్ర కార్యాలయంలోని ప్రత్యేక సెల్‌లో ఆమెను ఉంచారు. నేటి నుంచి సీసీటీవీల పర్యవేక్షణలో కవితను ఈడీ అధికారులు విచారిస్తున్నారు.

## బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్.. ఎంపీ రంజిత్‌రెడ్డి రాజీనామా



బీఆర్ఎస్‌కు షాక్ తగిలింది. ఆ పార్టీకి చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి రాజీనామా చేశారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కేసీఆర్‌కు లేఖ పంపించిన రజింత్‌రెడ్డి.. చేవెళ్ల ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. కాగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. బీఆర్ఎస్‌ను ఖాళీ చేయడమే టార్గెట్‌గా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. బీఆర్ఎస్‌కి చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి గుడ్ బై చెప్పగా, ఇప్పటికే ఉమ్మడి జిల్లాల్లోని ముగ్గురు జెడ్పీ చైర్మన్లు కాంగ్రెస్‌లో చేరారు. రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, యాదయ్య కలిశారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను మల్కాజిగిరి, మేడ్చల్ ఎమ్మెల్యేలు రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి ఇటీవల కలిసిన సంగతి తెలిసిందే. చేవెళ్ల పార్లమెంట్ నుంచి రంజిత్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి పట్నం సునీతా రెడ్డిని బరిలో దింపాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్లు సమాచారం

## ఎలక్షన్ షెడ్యూల్ బీజేపీ ప్రయోజనం కోసమే!: ఖర్గే



భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన ఏడు దశల ఓటింగ్ ప్రణాళిక అధికార భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి ప్రయోజనం చేకూర్చే విధంగా ఉందని కాంగ్రెస్ అధ్యక్షుడు 'మల్లికార్జున్ ఖర్గే' పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ కూడా ఈ షెడ్యూల్‌ను విమర్శించింది. మేము రాష్ట్రంలో ఒకటి లేదా రెండు దశల లోక్‌సభ ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాము. కానీ ఎలక్షన్ కమీషన్ ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ చేపట్టడం వల్ల ప్రధాని నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లయిందని ప్రతిపక్షాలు పేర్కొన్నారు. ప్రజాస్వా మ్యాన్ని కాపాడేందుకు వచ్చే లోక్‌సభ ఎన్నికలే చివరి అవకాశం అని కాంగ్రెస్ స్పష్టం చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎక్స్(ట్విటర్)లో 2024 లోక్‌సభ ఎన్నికలు భారతదేశానికి న్యాయ్ తలుపును తెరుస్తాయి. ప్రజాస్వామ్యాన్ని, మన రాజ్యాంగాన్ని నియంతృత్వం నుంచి రక్షించడానికి ఇది బహుశా చివరి అవకాశం కావచ్చని పేర్కొన్నారు. భారత ప్రజలమైన మనం అందరూ కలిసి ద్వేషం, దోపిడీ, నిరుద్యోగం, ధరల పెరుగుదల, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడదామని ఖర్గే అన్నారు. నేను దాదాపు 12 ఎన్నికల్లో పోటీ చేసాను. అప్పుడు నాలుగు దశలు కూడా లేవు. అయితే ఇప్పుడు ఎలక్షన్ కమీషన్ మోదీ ప్రచారం కోసం ఏడు దశలు పెట్టినట్లు అనిపిస్తోందని అన్నారు.

### జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదు...

## వైసీపీ వ్యతిరేక ఓటు కాంగ్రెస్ కు మళ్లించే ప్రయత్నం జరుగుతోంది: ప్రధాని మోదీ

**బొప్పూడిలో ప్రజాగళం సభ**

**తన ప్రసంగంతో ఉర్రూతలూగించిన ప్రధాని మోదీ**

**తెలుగులో ప్రసంగం ప్రారంభించిన వైనం**

**ఎన్టీఆర్ ప్రస్తావనతో తెలుగువారిని ఆకట్టుకునే ప్రయత్నం**

**జగన్ క్యాబినెట్ మంత్రులపై తీవ్ర విమర్శలు**



ఏపీలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల కలయికతో కూటమి ఏర్పడిన సంగతి తెలిసిందే. కూటమి ఏర్పడ్డాక, నిన్న ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడ్డాక తొలిసారిగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడి వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ సభకు హాజరవడంతో అత్యంత ప్రాముఖ్యత ఏర్పడింది. భారత్ మాతాకీ జై... నా ఆంధ్ర కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు అంటూ ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. మీ అభిమానానికి నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అంటూ భారీగా తరలి వచ్చిన జనసందోహాన్ని చూసి ఉత్సాహవంతంగా ప్రసంగించారు. ఎన్డీయేకి ఓటు వేయాలి... ఎన్డీయే లోక్ సభ సీట్లు 400 దాటాలి అని తెలుగులో పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి సాధ్యమని అన్నారు. కేంద్రంలో తమ విజయంపై ఎలాంటి సందేహాలు లేవని, ఈసారి 400 సీట్లను టార్గెట్ గా పెట్టుకున్నామని తెలిపారు. ఏపీలోనూ టీడీపీ, జనసేన కలిసి రావడంతో ఎన్డీయే కూటమి రాష్ట్రంలోనూ విజయభేరి మోగిస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

**కోటప్పకొండ సాక్షిగా...**

నిన్న ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఆ తర్వాత నేను పాల్గొంటున్న తొలి సభ ఇదే. ఇక్కడి కోటప్పకొండ త్రికూటేశ్వరస్వామి ఆశీస్సులు, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ఆశీస్సులు లభిస్తున్నట్టుగా నేను భావిస్తున్నాను. ఈ త్రిమూర్తుల ఆశీస్సులతో ముచ్చటగా మూడోసారి మనం అధికారంలోకి వస్తాం. మరోసారి దృఢతరమైన నిర్ణయాలు తీసుకునే అవకాశాన్ని హస్తగతం చేసుకోబోతున్నాం. జూన్ 4వ తేదీన వచ్చే ఫలితాలు ఎన్డీయే కూటమికి 400 పైచిలుకు సీట్లను ఇవ్వబోతున్నాయి. వికసిత భారత్, వికసిత ఆంధ్రప్రదేశ్ సాకారం కావాలంటే ఎన్డీయేకి 400కి పైగా సీట్లు అందించాలి. అందుకు మీరందరూ కష్టించి కృషి చేయాలి. ఎన్డీయే లక్ష్యం వికసిత భారత్, ఎన్డీయే లక్ష్యం వికసిత ఆంధ్రప్రదేశ్. డబుల్ ఇంజిన్ సర్కారుతో తప్పకుండా అభివృద్ధి సాధ్యమవుతుంది. ఎన్డీయే కూటమిలో చేరేందుకు వస్తున్న భాగస్వాములతో కూటమి బలపడుతుంది. అది చంద్రబాబు కావొచ్చు, పవన్ కల్యాణ్ కావొచ్చు... వారి భాగస్వామ్యం విలువైనది. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం, ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం వస్తే ఎలా ఉంటుందో చూసుకోండి. కేంద్రంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం సేవా నిరతితో దేశంలోని అందరికీ సేవలు అందించడంలో నిమగ్నమయి ఉంది. పేదల గురించి ఆలోచించే ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం. దేశ జనాభాలోని 30 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చిన ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం. ఇవాళ ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్రానికి 10 లక్షల ఇళ్లు ఇచ్చాం. ఇక్కడి పల్నాడు ప్రాంతంలోనే 5 వేల పక్కా గృహాల నిర్మాణం జరిగింది. పేదలకు మంచి నీరు అందించే జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఒక కోటి కుటుంబాలకు ఉచితంగా కుళాయి కనెక్షన్లు ఇచ్చాం. ఆయుష్మాన్ భారత్ కింద పేదల కోసం 1.25 కోట్ల మందికి ఉచితంగా వైద్య సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఏపీలో ఉన్న చిన్న, సన్నకారు రైతులందరికీ కిసాన్ సమ్మాన్ నిధి కింద రూ.700 కోట్లు ఇచ్చాం. అవి ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీట వేసే కార్యక్రమాలు. ఈ అభివృద్ధిని నిర్విఘ్నంగా జరుపుకోవాలంటే ఎన్డీయే కూటమి తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులను, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలి.



## 'మే 13 మేము సిద్ధం'

### సీఎం జగన్ ట్వీట్

గుంటూరు: ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో '13, 2024 సిద్ధం'.. అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది కేంద్ర ఎలక్షన్ కమిషన్. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ సీట్లకు, 25 లోక్ సభ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నటు పేర్కొంది. ఈ ఎన్నికలను ఏడు దశల్లో నిర్వహించనుండగా, ఏపీలో ఎన్నికలు నాల్గో విడతలో నిర్వహించనున్నట్లు సీఈసీ తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌లో మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ ఉంటుందని సీఈసీ తెలిపింది. కాగా, సామాజిక సమీకరణాల ఆధారంగా.. 175 శాసనసభ, 24 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల్ని వైఎస్సార్‌సీపీ ప్రకటించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు గతంలో కంటే ఎక్కువ స్థానాల కేటాయించారు.



## స్కూల్ పిల్లలకి ఎగ్జామ్ ప్యాడ్ పెన్సిల్ పంపిణీ చేసిన సామాన్య కారు డ్రైవర్

జనసముద్రం న్యూస్ లింగంపేట్

లింగంపేట మండలం లో జడ్.పి.హెచ్.ఎస్ నల్లమడుగు స్కూల్ లో విద్యాభ్యాసం పూర్తి చేసిన 2008-09 లో బ్యాచ్ కి చెందిన చిన్నోల్ల నరేశ్ రాంలక్ష్మణ్ పల్లి తన వంతు గా 10 వ తరగతి విద్యార్థులకు ఎక్సమ్ కిట్ పాడ్స్.. పెన్స్ స్కేల్ కంబాక్స్ డొనేట్ చేయడం జరిగింది ఇ సందర్బంగా నరేష్ మాట్లాడుతు ఇ సమాజం లో మనం వున్నాందుకు మన వంతు సహాయం చేయాలి అని. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొని అమ్మ నాన్న కి గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు... అదే విదంగా ఎస్ ఎస్ సి ఎక్సమ్ లో 9.5 %శీ% 10.0 వరకు గ్రేడ్ వచ్చిన వారికీ మొదటి బహుమతి 1000 రూపాయలు సెకండ్ 500 రూపాయలు ఇస్తా అని చెప్పడం జరిగింది ఇ సేవే కాకా ప్రతి నెల సేవ్ ద చిల్డ్రన్ మరియు హైదరాబాద్ లో అనాధ వృద్ధ ఆశ్రమం లో తనవంతు సహాయం చేస్తున్నానని ప్రస్తుతం నరేష్ రామ్ సింగ్ డాక్టర్ కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ పర్సల్ కార్ డ్రైవర్ గా పనిచేస్తున్నారు ఇ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్. కోటేశ్వరరావు . మరియు ఉపాధ్యాయ బృందం కృష్ణ మోహన్ రామారావు పాల్గొన్నారు



## ప్రజా పాలనకు నిదర్శన కాంగ్రెస్ ప్రభుత్వం

శేరిలింగంపల్లి ఆల్విన్ కాలనీ మార్చి 17 జనసముద్రం న్యూస్

అల్విన్ కాలనీ డివిజన్,ఎల్లమ్మబండ మరియమ్మ నగర్ వాస్తవ్యులు ఎస్.నర్సింహా చారి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గారిని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి (సిఎంఆర్ఎఫ్-ఎల్ఒసి) ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్-ఎల్ఒసి మంజూరి పత్రాలను డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,బాష్పక యాదగిరి ఇతర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడికి అందించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.

## జాతీయ స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక అయిన నల్గొండ జిల్లా క్రీడాకారులు




జన సముద్రం న్యూస్ నల్లగొండ మార్చి 17

నల్గొండ : ఇటీవల 02.03.2024 నుండి 04.03.2024 వరకు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లాల సీనియర్ పురుషుల కబడ్డీ టోర్నమెంట్ లో నల్గొండ జిల్లా జట్టు కు ప్రాతినిధ్యం వహించి టోర్నమెంట్ లో అత్యున్నత ప్రతిభ కనబర్చి నల్గొండ జిల్లా జట్టు ను ప్రధమ స్థానం లో నిలిపిన పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన కుంటిగొర్ల కోటేష్, మరియు మల్లేపల్లి కి చెందిన రాజశేఖర్ లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవటం జరిగింది. అని నల్గొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రామినేని భూలోక రావు, గొట్టిపాటి కర్తయ్య లు ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ ఇద్దరు క్రీడాకారులు ఈ నెల 21 నుండి 24 వరకు మహారాష్ట్ర లో జరిగే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు... ఈ సందర్భంగా ఆ ఇద్దరు క్రీడాకారులు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు అధ్యక్షకార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియచేసారు. దేవత్ పల్లి వాసి రాజశేఖర్ కు ఆ గ్రామస్తులు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా(మార్చి.17)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మండల కేంద్రంలోని ఎస్.ఎమ్ ఫంక్షన్ హాల్ లో ఘట్కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 25 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళనము ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉపాధ్యాయులు శర్మ,రమేష్,కృపానంద్,లక్ష్మీనారాయణ, సాయిరెడ్డి,హన్మంత్ రెడ్డి,విఠల్ కుమార్,సుజాత లను పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించి షీల్డ్ ను అందజేయడం జరిగింది.ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ప్రయోజకులు అయినప్పుడే ఆ విద్య నేర్పిన గురువుకి సంతోషం అన్నారు.తమ విద్యార్థులని 25 సంవత్సరాలకి ఈ ఆత్మీయ సమ్మేళనంలో కలవడం విద్యార్థులు వివిధ వ్యాపారాల్లో ఉద్యోగాలలో స్థిరపడడం ఎంతో గర్వంగా ఉందని విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించడమే కాకుండా తల్లిదండ్రులను కూడ గౌరవించాలని క్రమశిక్షణగా పెంచేది బాగోగులు చూసేది తల్లిదండ్రులైతే విద్యాబుద్ధులు నేర్పేది ఉపాధ్యాయులని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బాలికల ఉన్నత పాఠశాల లో వసతులు కల్పించాలి

### ఎమ్మెల్యే బాలు నాయక్ కు వినతిపత్రం

### అఖిల భారతీయ విద్యార్థి పరిషత్



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చిబీ17 దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ గారికి వినతిపత్రం అందజేస్తూ ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూమన దేవరకొండ నగరంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మూత్రశాల సౌకర్యం లేకపోవడంతో గత ఆరు నెలలుగా ఆడపిల్లల పరిస్థితి దయనీయంగా మారింది.ఈ విషయం పట్ల పాఠశాల యాజమాన్యం తో మాట్లాడగా వారు స్పందించకపోవడంతో దేవరకొండ ఎంఈఓ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.కానీ ఇంతవరకు పట్టించుకోకపోవడంతో పాఠశాల విద్యార్థినిలు సమస్యలకు గురై కొన్ని రోజులు పాటు దేవరకొండ బస్టాండ్ లో ఉన్నటువంటి సులభ్ కాంప్లెక్స్ ను ఆశ్రయించారు.అదేవిధంగా 18/03/2024 సోమవారం నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు గర్ల్స్ స్కూల్ సెంటర్లో ఉన్నవి కాబట్టి పరీక్షలు రాసే విద్యార్థినులు తీవ్రమైన ఇబ్బందులకు గురైతారు కాబట్టి ఈ విషయం పట్ల పలు మార్లు విద్యాధికారులకు వినతిపత్రాలు అందజేసిన కూడ ఆధికారులు పట్టించుకోలేదు.కాబట్టి ఈ సమస్య పట్ల మీరు త్వరగా స్పందించి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుకుంటూ రేపు జరగబోయే 10వ తరగతి విద్యార్థులకు ఇబ్బందికి గురి అవ్వకుండా విద్యాశాఖ అధికారులకు సూచన ఇవ్వగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లింగాల రాకేష్, యలమల గోపీచంద్, యశ్వంత్, త్రినేత్రం,రాము పాల్గొన్నారు

# విద్యార్థుల పట్ల కర్కశంగా ప్రవర్తిస్తున్న టీచర్ లు

### నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ యాజమాన్యం

### విద్యార్థి చేయి విరిగిన వైనం

### ఫిర్యాదు చేసిన పట్టించు కొని విద్యాధికారి








జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చిబీ17 అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలోదేవరకొండ పట్టణంలో ఉన్నటువంటి సెంటిమరి హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న కడారి ఆకాష్ అనే విద్యార్థి గతంలో పాఠశాలలో గోడపై నుంచి కిందపడి ఎడమ చేతి విరగడంతో గత 30 రోజులుగా పాఠశాలకు రాలేదు ఆ విషయం పాఠశాల యాజమాన్యానికి మొత్తం తెలిసిన విషయం మే శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో తెలుగు సబ్జెక్ట్ చెప్పే కొండల్ అనే ఉపాధ్యాయుడు విద్యార్థి ఆకాష్ చేతి విషయం తెలిసిన గాని విద్యార్థిని కుడి తొడకి పదేపదే గిచ్చడంతో ఆ నొప్పి వల్ల ఆకాష్ అరుస్తూ చేతి పైకి లేపే సమయంలో పక్కనున్న ప్యాడు తాగడం వల్ల విరిగిన చేయి మళ్లీ విరగడం జరిగింది పాఠశాల యాజమాన్యం కప్పిపుంచే విధంగా విద్యార్థులని విషయం బయట చెప్పొద్దంటూ భయపెట్టడం జరిగింది ఆకాష్ తల్లిదండ్రులకు విషయం తెలియడంతో పాఠశాల యాజమాన్యంపై శుక్రవారం రోజున దేవరకొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా శనివారం ఉదయం విద్యార్థిని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కి వెళ్ళగా పాఠశాల ప్రిన్సిపల్ నక్షత్ర మాట్లాడుతూ విద్యార్థి తల్లిదండ్రులను హేలన చేస్తూ ఎవరికి చెప్పుకుంటవో చెప్పుకో పో నీ ఇష్టం వచ్చింది చేసుకో పో అంటూ తల్లితండ్రులను బెదిరించడంతో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులకు విషయాన్ని తెలియజేయగా విద్యార్థి పరిషత్ నాయకులు పాఠశాలకు చేరుకొని పాఠశాల యాజమాన్యంతో మాట్లాడగా ప్రిన్సిపాల్ స్పందించకపోవడంతో ప్రిన్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తూ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ఆకాష్ కు పాఠశాల యాజమాన్యం న్యాయం చేయాలి అని తెలియజేస్తూ కొన్ని సంవత్సరాల నుండి పాఠశాలలో ఏదో ఒక విధంగా విద్యార్థులని వేధించడం జరుగుతుంది. ఆ విషయాన్ని విద్యాధికారులకు తెలియజేయగా పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అంటూ పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేస్ నమోదు చేసి పాఠశాల గుర్తింపును తొలగించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ డిమాండ్ చేస్తుందిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి లింగాల రాకేష్, యలమల గోపీచంద్, అంకురి శ్రీకాంత్, తులసి రామ్, గౌర్రె కార్తీక్, భరత్, రాము, అయ్యప్ప, అభి తదితరులు పాల్గొన్నారు.

## కోరిన సమాచారాన్ని వీలైనంత త్వరగా ఇవ్వండి అని జిల్లా పంచాయతీ అధికారి లేఖను పంపిన , సమాచారం ఇవ్వని మండల పంచాయతీ అధికారి సుదర్శన్

### స.హ.చట్టం కార్యకర్త

### సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ పెద్దపల్లి



జనసముద్రం మార్చి 17 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో గల ఫ్లైయష్ బ్రిక్స్ కు సంబంధించి బొబ్బిలి సత్యనారాయణ స.హ.చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ తేదీ : 09 జనవరి 2024 రోజున జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం పెద్దపల్లిలో ఆర్టిఐ 2005 ద్వారా సెక్షన్ 6(1) దరఖాస్తు చేశారు. 30 రోజులు గడిచిన సమాచారం రాలేదు.అప్పుడు వారు ఆర్టిఐ 2005 ద్వారా తేదీ : 12 ఫిబ్రవరి 2024 రోజున సెక్షన్ 19(1) ప్రకారం జిల్లా పంచాయతీ అధికారి పెద్దపల్లి కి అప్పీలు దరఖాస్తు చేశారు. అప్పీలు అధికారి జిల్లా పంచాయతీ అధికారి పెద్దపల్లి వారు బొబ్బిలి సత్యనారాయణ చేసిన అప్పీలు దరఖాస్తు పై వెంటనే కోరిన సమాచారాన్ని త్వరగా ఇవ్వండి అని లేఖను మండల పంచాయతీ అధికారి సుదర్శన్ కి పంపించారు. ఇట్టి అప్పీలు దరఖాస్తు చేసి కూడా 30 రోజులు గడిచినప్పటికీ మండల పంచాయతీ అధికారి సుదర్శన్ సమాచారం ఇవ్వలేకపోయారు. బొబ్బిలి సత్యనారాయణ కోరిన సమాచారం ఇస్తే పౌర సమాచార అధికారి పెద్దపల్లి మండల పంచాయతీ అధికారి సుదర్శన్ , సహాయ పౌర సమాచార అధికారి రాఘవపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి చిలగాని శ్రీధర్ ఈ ఇద్దరు అధికారుల అవినీతి బయటపడుతుందని ? అందుకే సమాచారం ఇస్తలేరని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.



## ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రులతోదేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ మంత్రి ప్రగడ హనుమంతరావు

జనసముద్రం మార్చ్ 17 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

ఉమ్మడి నల్గొండ జిల్లా చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన శ్రీ మంత్రి ప్రగడ హనుమంతరావు దేవాదాయ శాఖ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించి, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని, ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు, భట్టి విక్రమార్క గార్లతో కలసిన సందర్భంగా, శ్రీ హనుమంతరావును కమిషనర్ గా నియమించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు, కమిషనర్ హనుమంతరావు గారికి శుభాకాంక్షలతో కూడిన అభివందనాలు తెలియజేస్తున్నట్లు , గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ కార్యదర్శి రామాచార్యులు తెలిపారు. నూతన కమిషనర్ ఆధ్వర్యంలోతెలంగాణలోని అన్ని దేవాలయాలు యాత్రిక భక్తులకు సేవలందిస్తూ, అభివృద్ధి పథంలో పయనించాలని కోరుతున్నట్లు తెలియజేశారు.



## దేవరకొండ మహిళా వృద్ధాఆశ్రమంలో పెన్షనర్ పుట్టినరోజు వేడుకలు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చిబీ17దేవరకొండ మహాలక్ష్మి మహిళా వృద్ధాఆశ్రమంలో ఈ రోజు పెన్షనర్ గునుకుల దామోదర్ తన 73 వ పుట్టినరోజు సందర్బంగా స్థానిక మహిళా వృద్ధుల ఆశ్రమంలో మాతలకు బ్రేడ్స్, పండ్లు పంపిణి చేసినారు అని పెన్షనర్స్ సంఘం కార్యదర్శి, కోశాధికారి అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య తెలియజేసినారు. గునుకుల దామోదర్ మాట్లాడుతూ మా కార్యదర్శి అంకం చంద్రమౌళి నాకు ఈ అవకాశం కలిగించినందులకు కృతజ్ఞతలు తెలిపినారు.మాతలు, పెన్షనర్స్ దామోదరుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రచారకార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, ఆడిటర్ వనం బుచ్చయ్య, కార్యవర్గం సభ్యులు ముసిని వీరయ్య,అస్సం పాండరయ్య ,మౌలానా, అప్పం వీరయ్య తదితరులు పాలుగోన్నారు.



## ఎమ్మెల్యే చొరవతో త్రాగునీటి బోర్లు వెయ్యటం జరిగింది

జన సముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి మార్చి 17

ఈ సంవత్సరం వేసా విని దృష్టిలో ఉంచుకొని మన కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు అమ్మ ఉత్తంపద్మావతమ్మ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడి నివారించాలని నియోజకవర్గానికి మొత్తానికి నిధులు చేయించినారు అందులో భాగంగా ఈరోజు కలకోవ గ్రామంలో బోర్లు వేయుటకు రెండు లక్షల రూపాయలు మంజూరైనవి అట్టి బోర్లను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పనస శంకర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో అన్ని గ్రామాలకు సిసి రోడ్లతో పాటు బోర్లు వేయడానికి నిధులు ఇచ్చిన అమ్మ పద్మమ్మకు మా కలకోవ గ్రామం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అన్నారు ఈ కార్యక్రమంలో కలకోవ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పనస సింహాద్రి కుడుముల వీరయ్య మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్ కుడుముల వెంకటేశ్వర్లు పనస సైదులు మునగలేటి వీరబాబు ప నస లక్ష్మీనారాయణ పనస నాగరాజు కోక్కు నరేష్ గ్రామకాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ మినిమం వేజెస్ చైర్మన్ శ్రీజనక్ ప్రసాద్ గారికి అభివందనాలు



జనసముద్రం మార్చ్ 17 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. తెలంగాణ మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ గా॥శ్రీజనక్ ప్రసాద్ ను నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్ శర్మ తెలియజేశారు. మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ గా నియమించబడ్డ శ్రీ జనక్ ప్రసాద్ కు అభివందనాలు తెలియజేస్తున్నట్లు రవికుమార్ శర్మ తెలియజేశారు.

## బెల్లంపల్లి యువసేన అధ్యక్షుడుగా పెరుగు సంతోష్



జనసముద్రం న్యూస్ భీమిని మార్చి 18 మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కామెరా ప్రవీణ్ గారి ఆదేశాల మేరకు ఈరోజు బెల్లంపల్లిలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.బెల్లంపల్లి యువసేన అధ్యక్షుడిగా పెరుగు సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ లోని ఏడు నియోజకవర్గలు అయినటువంటి, మంథని,చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం పెద్దపల్లి, ధర్మపురి రైతులు కార్మికులు ఉద్యోగులు విద్యార్థులు యువత ముసలి అవ్వలు ప్రతి ఒక్కరూ కూడా కాంగ్రెస్ పార్టీ నుండి పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ సీటు (కాకా )వెంకటస్వామి గారి మనవడు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కుమారుడు వంశీ కి సీటు ఇస్తే మేము భారీ మెజార్టీ తో స్వచందంగా గెలిపించుకుంటామని కావున కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ పార్టీ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి దిపదాస్ మున్షీ ఆలోచన చేసి గడ్డం.వంశీ కి పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ సీటు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.



## చిలకలూరిపేట లో జరిగే “ప్రజాగళం” మహాసభ కు తరలి వెళ్ళిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు



జనసముద్రంన్యూస్, మార్చి 17, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద జరిగే టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి ప్రజాగళం మహాసభ కు మండలంలోని యర్రబాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాయంకుల కృష్ణ, నలబోతుల రవి మరియు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజాగళం మహాసభ కు తరలి వెళ్ళిన మర్సపెంట గ్రామ టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, మార్చి 17, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.మండలంలోని మర్సపెంట గ్రామానికి చెందిన నాయకులు టీడీపీ,జనసేన, బిజేపి పార్టీల ఉమ్మడి బహిరంగ సభ కు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మర్సపెంట గ్రామ తెలుగు తమ్ముళ్లు మరియు గ్రామ టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలుగుదేశం, జనసేన, బిజెపి లోకి, భారీ ఎత్తున చేరిక

### రైల్వే కోడూర్ సూర్య నగర్ లో.. యువత “ముక్కసాయి వికాస్ రెడ్డి” ఆధ్వర్యంలో కండవాలు కప్పుకుని పార్టీలో చేరికలు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మార్చ్ 17 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు పట్టణంలో న్యూ కృష్ణ నగర్ లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గా ఏర్పడిన నేపథ్యంలో .. రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి.. తనయుడు తెలుగు తెలుగుదేశం యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి సారధ్యంలో..ఆయన చేసే సేవ కార్యక్రమాలకు ఆకార్షితులై రైల్వే కోడూరు మండలం, న్యూ కృష్ణ నగర్ కు చెందిన యువ కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున పార్టీలో చేరారు. ఈ విషయం తెలుసుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గంలోని “యువత మంచితనాన్ని మంచి మనిషిని ప్రోత్సహించాలి.. చెడును నియోజకవర్గం నుండి ఆంధ్ర రాష్ట్రం నుండి కూడా తరిమి వేయాలి” అని నినాదాలతో “ముక్క సాయి వికాస్ రెడ్డికి” జేజేలు కొడుతూ పార్టీలో కొంతమంది... మరియు యువకులు పార్టీలో చేరని వారు కూడా చేరాలి అనిపించేలా.... సేవ చేస్తున్నారు. మా ముక్క సాయి వికాస్ రెడ్డి అన్న అంటూ యువత చెప్పుకొచ్చారు.

# విజయ దుర్గ భవాని అమ్మవారి వార్షిక బోనాల మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న రవికుమార్ యాదవ్

**శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గాభవాని అమ్మవారి వార్షిక భోనాల మహోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ శేరిలింగంపల్లి ఇంఛార్జి రవి కుమార్ యాదవ్**





శేరిలింగంపల్లి మార్చ్ 17 జనసముద్రం న్యూస్ శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గాభవాని అమ్మవారి వార్షిక భోనాల మహోత్సవ వేడుకల్లో లింగంపల్లి కంటేస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్ మరియు స్థానిక కాలనీ వాసులతో కలిసి పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ శేరిలింగంపల్లి ఇంఛార్జి రవి కుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు, మన సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక. అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు. అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో గుణశేఖర్, బాబు, సత్య కుమార్ ,ధర్మరాజు, అశోక్ ,శ్రీను, మహేష్ ,సురేష్, మురళి, ఎమ్.అశోక్ ,రాజు, రమేష్ , రజినీకాంత్ , మహేందర్ ,కిట్టు, సాయి, భక్తులు స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎస్సీ కులానికి చెందిన మా “మాదిగలు” మీద ఇంత చిన్న చూపా

**ఇప్పటినుండి “మా మాదిగల సత్తా” ఏంటో చూపిస్తాం అంటున్నా నగిరిపాటి సతీష్**





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మార్చి 17 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వేకోడూరు పట్టణంలో టిడిపి తెలుగు యువత జిల్లా సెక్రెటరీ నగిరిపాటి సంతోష్ కుమార్ యానాది పల్లి సెట్టిగుంట పంచాయతీ ..ఈ రోజున రైల్వేకోడూరు ప్రెస్ క్లబ్ నందు వారు అభిమానులతో ఎస్సీ మాదిగ కులస్తులు ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగింది. ఎప్పటినుండో మాదిగలు రైల్వే కోడూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ అయినా..? ఇప్పటివరకు మా మాదిగల కులస్తులకు గత కొన్ని సంవత్సరాల నుండి ఎమ్మెల్యే టికెట్ కేటాయించలేదు..? ఎప్పుడు నుండో మా బలగం మా వర్గం తెలుగు దేశం అభిమానులుగా ఉండి కూడా మమ్మల్ని వాడుకుంటూ మా ఓట్లు దండుకుంటూ మాకు రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఏమి చేయలేదు రైల్వేకోడూరు ఎస్సీ రిజర్వేషన్ అయినా మాకు ఇంతవరకు ఒక్కసారి కూడా అసెంబ్లీ బీఫామ్ ఇచ్చిన పాపాన పోలేదు... ఈ తురి ఎమ్మార్పీఎఫ్ ద్వారా మేము ఎమ్మెల్యే బీఫామ్ తెచ్చుకుని మన సత్తా ఏంటో చూపిస్తాము అంటూ ఆవేదన వ్యక్తం చేసిన తెలుగుదేశం యువత జిల్లా సెక్రెటరీ నగిరిపాటి సతీష్. వీరికి మద్దతుగా ఎమ్మార్పీఎఫ్ సభ్యులు మరియు జిల్లా అండ్ రాష్ట్ర కార్యదర్శిలు మద్దతుగా నిలిచారు తన కులస్తుల యొక్క ఆవేదాన్ని తన మనసులో భావాన్ని వ్యక్తపరుస్తూ ఆంధ్రప్రదేశ్లో ఎస్సి కులానికి చెందిన మాదిగలము.. ఇప్పటికి మాకు ఉన్న రిజర్వేషన్లు కూడా ఒకతూరైన మాకు ఇవ్వడం లేదు అని మనసులోని ఆవేదన వ్యక్తం చేస్తూ మేమేంటో ప్రభుత్వానికి చూపిస్తాం అని శపధం..! చేయడం జరిగినది..



## ప్రజాగళం సభకు కార్యకర్తలతో ర్యాలీ గా బయలుదేరిన కారంపూడి టౌన్ అధ్యక్షులు కటికల బాలకృష్ణ

జనసముద్రంన్యూస్, మార్చి 17, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,కారంపూడి. చిలకలూరిపేట వద్ద బొప్పూడి లో జరిగే టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి “ప్రజాగళం” కార్యక్రమం కు కార్యకర్తల తో కలిసి ర్యాలీ గా టౌన్ ప్రెసిడెంట్ కటికల బాలకృష్ణ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కారంపూడి టౌన్ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, టీడీపీ,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దుర్గి టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజాగళం కి బయలు దేరిన యాగంటి

జనసముద్రంన్యూస్, మార్చి 17, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి.

చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద జరిగే టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి ప్రజాగళం మహాసభ కు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు దుర్గి టీడీపీ జనసేన నాయకులతో కలిసి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

## నల్లగొండ సోషల్ మీడియా సభ్యులు ముదిగొండ సైదయ్య



జన సముద్రం న్యూస్ నల్లగొండ మార్చి 17 తెలంగాణ విద్యార్థులకు పరీక్షలు రాసే సమయం రానే వచ్చింది. రేపటి నుంచి టెన్త్ విద్యార్థులకు పరీక్షలు షురూ కానున్నాయి. అయితే విద్యార్థులు అధికారులు ఇచ్చిన గైడ్ లైన్స్ అనుసరించాలని.ఈ రూల్స్ విద్యార్థులు పాటించకపోతే డీబార్ చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారని. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం 5 నిమిషాల గ్రేస్ టైం ను ప్రకటించిన విషయం తెలసిందే. అంతకు మించి పరీక్ష కేంద్రాలకు వచ్చిన వారికి అనుమతించమని ఈ విషయాన్ని విద్యార్థులు గుర్తు పెట్టుకోవాలని రేపటి నుంచి మార్చి 18వ ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరుగుతాయని. ప్రభుత్వం తీసుకున్న సమయం.టెన్త్ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయి. కానీ ప్రభుత్వం ప్రకటించిన గ్రేస్టమ్ కారణంగా విద్యార్థులను ఉదయం 9.35 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారుఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు, సైన్స్ సబ్జెక్టులు మినహా మిగిలిన వాటికి ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు పరీక్ష ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు, పార్ట్-1 ఫిజికల్ సైన్స్, పార్ట్-2 బయోలాజికల్ సైన్స్ పరీక్షలు రెండు రోజులూ ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు జరుగుతాయని సైదయ్య ఓ ప్రకటనలో తెలియజేశారు.



## ప్రజా గళం సభకు తరలి వెళ్ళిన పసుపు సైనికులు - జనసైనికులు

జనసముద్రంన్యూస్, మార్చి 17, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.పట్టణంలోని 25 వ వార్డు అధ్యక్షులు - దొడ్డా. చందు %ద% యూత్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద జరిగే టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ప్రజాగళం మహాసభ కు టీడీపీ,జనసేన నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.



## హౌసింగ్ బోర్డ్ కాలనీలో విద్యార్థులపై బ్లేడ్ తో సైకో దాడి కేసు నమోదు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి. 17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్, భువనగిరిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో మునీర్ అనే యువకుడు కిరాణా దుకాణానికి వచ్చిన సింగన్నగూడెంకు చెందిన ఇద్దరు విద్యార్థులపై గొంతుపై బ్లేడుతో దాడి చేసిన మునీర్ ను దేహశుద్ధి చేసి స్థానికులు పోలీస్ స్టేషన్లో అప్పగించారు.విద్యార్థులపై దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ సురేష్ తెలిపారు.గంజాయి తాగే వాళ్ల ఆగడాలు ఎక్కువ అయిపోయాయని స్థానికులు తెలిపారు.



## పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తొమ్మిది చెక్ పోస్ట్ లు ఏర్పాటు:డిసిపి రాజేష్ చంద్ర

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి. 17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో డిసిపి రాజేష్ చంద్ర మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో యాదాద్రి జిల్లాలో మొత్తం తొమ్మిది చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని తెలిపారు.50 వేల నగదు బంగారం వెండి ఎక్కువగా తరలించినట్లయితే ఆధారాలు ఉండాలన్నారు.గంజాయి డ్రగ్స్ అరికట్టడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలకు ప్రజలు సహకరించాలన్నారు.



## మృతుడి కుటుంబానికి ఎస్బిఐ లైఫ్ చేయూత హుజురాబాద్

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ మార్చ్ 17

ఇటీవల అనారోగ్యంతో చెల్పూర్ గ్రామానికి చెందిన అనుమా%ూ%డ్ల భాస్కర్ రెడ్డి మృతి చెందగా అతడు ఎస్బిఐ లైఫ్ లో పాలసీ చేయడంతో అతని కుటుంబానికి ఎస్బిఐ లైఫ్ ఆర్థికంగా చేయూతనందించి నట్లు హుజురాబాద్ ఎస్బిఐ లైఫ్ కార్యాలయ మేనేజర్ సుధాకర్ తెలిపారు. భాస్కర్ రెడ్డి ఎస్బిఐ లైఫ్ లో స్మార్ట్ స్కాలర్ అనే పాలసీని తీసుకొని రెండు కిస్తీలు కట్టారని కాగా ఇటీవల ఆయన మృతి చెందడంతో అతని కుటుంబానికి ఎస్బిఐ లైఫ్ నుండి 5 లక్షల రూపాయల చెక్కును అందించినట్లు ఆయన తెలిపారు ఇంతే కాకుండా ఆయన కంపెనీకి కట్టాల్సిన మూడుకిస్తులను ఎస్బిఐ లైఫ్ చెల్లిస్తుందని ఆయన తెలిపారు.. పాలసీదారులకు మెరుగైన సేవలు అందిస్తూ దురదృష్టవశాత్తు ఎవరైనా పాలసీదారులు మృతి చెందితే వారి కుటుంబానికి ఎస్బిఐ లైఫ్ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ ఏజెన్సీ మేనేజర్ విష్ణువర్ధన్ అడ్వైజర్ మేకల అరవింద్ మృతుని సతీమణి అనుమా%శీ%డ్ల సునీత తదితరులు పాల్గొన్నారు.




## చెప్పాకుల రమేష్.. బ్యాగును అందులో ఉన్న పాస్పోర్టు.. ఆర్టీసీ బస్సులో పోగొట్టుకోవడం జరిగినది

అన్నమయ్య జిల్లా రిపోర్టర్ మార్చ్ 17 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూర్ మండలంలో అంతరాజుపేట గ్రామ పరిధిలో తంబిల వారి పల్లి కి చెందిన చెవ్వ కల రమేష్ %ం/శీ% సుబ్బరాయుడు ఇంటి నెంబర్8/14. అనంతరాజుపేట పంచాయితీ రైల్వే కోడూరు మండలం అన్నమయ్య జిల్లా (కడప) ఈ అబ్బాయి తిరుపతి నుండి కోడూరు కి వస్తూ ఉండగా అతని దగ్గర ఉన్న బ్యాగును మర్చిపోయి రైల్వే కోడూరు నందు బస్టాప్ లో దిగియడమైనది ఆ బ్యాగు గత రెండున్నర నుండి వెతుకుతూ ఉండగా నో గ్రూపుల్లో షేర్ చేస్తూ ఉండగా కూడా తెలియడం లేదు ఆ బ్యాగ్ నందు అతని పాస్పోర్ట్ ఉన్నది అని చూబ్బాకుల రమేష్ చెప్పడం జరిగినది దయచేసి ఎవరికన్నా కనిపించినా దొరికినయెడల మాకు తెలియజే యవలసిందిగా కోరడమైనది

## ఎమ్మెల్యే గాంధీని కలిసిన ఆదిత్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి,అభినదించిన గౌరవ ఎమ్మెల్యే ఆరెకపూడి గాందీ శేరిలింగంపల్లి మాదాపూర్ డివిజన్ మార్చి 17 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఆదిత్య నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. అదేవిధంగా ఆదిత్య నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని , ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని,నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఆదిత్య నగర్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివరావు, ఆదిత్య నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖాసీం, వైస్ ప్రెసిడెంట్



మహమ్మద్ లియకత్, లీగల్ అడ్వైజర్ మహ్మద్ ఖాసీం రాజీ, అడ్వైజర్లు షోయబ్ రహమాన్, అబ్దుల్ అజీమ్, సయ్యద్ బాబు మియా, సెక్రటరీ సర్ఫరాజ్ మోయినుద్దీన్, జాయింట్ సెక్రటరీ షేక్ కాజా పాషా,సయ్యద్ జాహిద్, మహ్మద్ అష్రాఫ్ అలీ, ట్రెజరర్ విల్సన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గులాం సయ్యద్ అహ్మద్, సయ్యద్ కలిల్, మహ్మద్ దస్తగిరి, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ అస్లాం, మహమ్మద్ అజ్మద్ ,మహ్మద్ ఇమ్రాన్, సయ్యద్ కాజా పటేల్ ఎక్జిక్యూటివ్ మెంబెర్లు షేక్ అహ్మద్, ఎండి నవాబ్, మహ్మద్ అజిమ్ మియా, ఏడుకొండలు,ముణ్ణి నాయక్, సయ్యద్ రిజ్వాన్, స్నేహ, రాజేష్, మహ్మద్ గౌస్, షేక్ ఇమముద్దీన్, తులసి విజయ ప్రసాద్, సల్మాన్, షేక్ ఇర్ఫాన్, షేక్ హమీద్, షేక్ అక్రమ్,మహ్మద్ అరిఫ్, ఎండి రఫీక్,మహ్మద్ షబ్బీర్, అజారుద్దీన్,ఫిర్ దోస్ , సలీమ్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేషన్ పదవులలో బీసీ కులాలకు జరగని న్యాయం

దామరచర్ల మండలం.మార్చి 17.(జనసముద్రం న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో సామాజిక కులాలకు కూడా న్యాయం జరిగి ప్రజాపాలన జరుగుతుందని భావిస్తే ఈ ప్రభుత్వంలో కూడా మెజార్టీ ఉన్న బీసీలకు అన్యాయమే జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు,మిర్యాలగూడ పట్టణంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 37 కార్పొరేషన్ చైర్మన్ లలో జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు కేవలం 13 కార్పొరేషన్ చైర్మన్లు మాత్రమే కేటాయించారని అన్నారు,మునుముందు జరగబోయే ఎన్నికలలో బీసీలకు సీట్లను కేటాయించి తను న్యాయం చేయాలని అన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి:కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి. 17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతు మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మే 13న ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే భువనగిరి పార్లమెంట్ లోని ఏడు నియోజకవర్గాల ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిసిపి రాజచంద్ర,అడిషనల్ కలెక్టర్ బెన్ శాలోమ్,ఏవో జగన్మోహన్ గౌడ్ పాల్గొన్నారు.



## ఘట్కేసర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 49 వ వారం నిత్య పూలమాల కార్యక్రమం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చ్.17)జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో,బాలానగరం సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో, పల్లె ప్రదీప్ గౌడ్ సారధ్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 49వ వారం నిత్య పూలమాల కార్యక్రమం, ఘట్కేసర్ గౌడ్ సంఘం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంకుషాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడు బత్తుల రాజమహేందర్ గౌడ్,బత్తుల కృష్ణ గౌడ్,ప్రధాన కార్యదర్శి పాండాల చంద్రమోహన్ గౌడ్,పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మా కులంలో పుట్టినందుకు మాకు ఎంతో గర్వకారణంగా ఉంది.ఈ వారం మేము నిత్యం పూలమాల కార్యక్రమంలో పాల్గొని పూలమాల వెయ్యటానికి అవకాశాన్ని కల్పించినందుకు ముందుగా ఘట్కేసర్ గౌడ సంఘం సభ్యులకు, అంకుషాపూర్ గౌడ సంఘం తరఫునుండి ధన్యవాదాలు తెలుపుతున్నం.ఈ చౌరస్తాను సర్దార్ సర్వాయి పాపన్న చౌరస్తా అని నామకరణం చేయాలని వారు కోరారు.అదేవిధంగా రాజకీయాల్లో అగ్ర కులాల కంటే ఒకప్పుడు మన గౌడ కులస్తులు ముందుండే వారిని, ఇప్పుడు అగ్రకులాల వారు రాజకీయాలలో ముందుంటున్నారని, గౌడ కులస్తులు పూర్తిగా రాజకీయాలకు వెనకబడి ఉంటున్నామని. ఇకముందు సర్దార్ సర్వాయి పాపన్న మార్గంలో నడుస్తూ రాజకీయంలో గానీ ఇతర వేరే విషయాల్లో గాని కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ గౌడ సంఘం అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్,దేశం అభిమన్యు గౌడ్, అబ్బగోని వెంకట్రావ్ గౌడ్,కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్,బండ్లగూడ కిషోర్ గౌడ్,పల్లె మధు గౌడ్,పల్లె సదా గౌడ్,పల్లె ఆంజనేయ గౌడ్,కె.అశోక్ గౌడ్,అబ్బగోని నాగరాజుగౌడ్,తలుపునూరి గణేష్ గౌడ్,సార్ నంబియార్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,గుండు గిరి గౌడ్,అబ్బ గోని విజయ గౌడ్,ఉప్పల్ చిన్న గౌడ్,అంకుషాపూర్ గౌడ సంఘం డైరెక్టర్లు బత్తుల ఎల్లం గౌడ్, కాసుల బాలమణి గౌడ్,సభ్యులు బత్తుల లింగం గౌడ్,బత్తుల ఆంజనేయులు గౌడ్,సదాగోని ఈశ్వరయ్య గౌడ్,పాండాల జగన్మోహన్ గౌడ్,బత్తుల మధుసూదన్ గౌడ్,బత్తుల విజయ్ గౌడ్,పాండాల ప్రభాకర్ గౌడ్,పాండాల శంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ బత్తుల రామలింగం గౌడ్,మాజీ ఎంపీటీసీ,బత్తుల కుమార్ గౌడ్,వార్డు సభ్యులు సుర్వి కృష్ణ గౌడ్,బత్తుల అశోక్ కుమార్ గౌడ్,బత్తుల పవన్ కుమార్ గౌడ్,బత్తుల సంతోష్ గౌడ్,అంజి గౌడ్,అనంత మోహన్ గౌడ్,మురళి గౌడ్,జ్ఞానేశ్వర్ గౌడ్,పాండు గౌడ్,శివశంకర్ గౌడ్ మరియు కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

జన సముద్రం న్యూస్ గాంధారి గాంధారి మండలంలో గండిపేట్ గ్రామానికి చెందిన పెద్దాపురం రాజు, 18 సంవత్సరాలు , తన సొంత వ్యవసాయ పొలం వద్ద వరి పంటకు నీళ్లు పారించడానికి స్టార్టర్ పెట్టే వద్దకు వెళ్లి మోటర్ వేస్తుండగా మాదవశాత్తు కరెంటు వైర్ చెయ్యికి తలిగి రాజు అక్కడికక్కడే చనిపోయినాడు. తండ్రి గంగారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనదని గాంధర్ ఎస్సై ఆంజనేయులు తెలిపారు



## ఆటోని వెనకనుంచి ఢీ కొట్టిన లారీ

జన సముద్రం న్యూస్ బాన్సువాడబాన్సువాడ మండలం కోయగుట్ట తండా నుంచి పెళ్లిని సంబంధం కాయం చేసుకోవడం నిమిత్తం అమ్మాయి వాళ్ళ గ్రామం గాంధారి మండలం డప్పు తండా ఇంటికి వచ్చి తిరిగి వెళుతుండగా సాయంత్రం నాలుగు గంటలకి గాంధారిలో వ్యవసాయ మార్కెట్ వద్ద మూల మలుపు వద్ద ఆటోను వెనకనుంచి చద్మల్ వైపు నుంచి గాంధారి వైపు వస్తున్న లారీ ఢీకొట్టడం వల్ల ఆటోలో ప్రయాణిస్తున్న ఆరు గురికి రక్త గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు ఎవరికి ప్రాణహాని జరగ లేదు.



## పిడుగు పడి ఆవు మృతి

జనసముద్రం న్యూస్ కోహెడ మార్చి 17:( కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం మైసంపల్లిలో పిడుగు పడి ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు బడుగు రమేష్ తన వ్యవసాయ భావి వద్ద ఆవులను కట్టి ఉంచాడు. శనివారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసిన సమయంలో పిడుగు పడి ఆవు మృతి చెందింది. ఉదయం భావివద్దకు వెళ్లి చూడగా ఆవు మృతి చెందిందని,మృతి చెందిన ఆవు విలువ70 వేల వరకు ఉంటుందని సదరు రైతు తెలిపారు. గేదె మృతికి సంబంధించిన పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు ప్రభుత్వాన్ని కోరారు.



## కవాతు నిర్వహించిన మిలిటరి బలగాలు

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం, పెద్దక డబూరు, చిన్నకడబూరులలో కోసిగి సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐ మహేష్ కుమార్ తో కలిసి మిలిటరీ బలగాలు ఆదివారం కవాతు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రధాన రహదారుల గుండా రూట్ మార్చ్ చేశారు. ఇందులో 60 మంది మిలిటరీ బలగాలు కవాతులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోసిగి సీఐ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో మిలిటరి కవాతు నిర్వహించామన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**కోదాడ డివిజన్ లో 17 పరీక్ష కేంద్రాలు**

**పరీక్షకు హాజరుకానున్న 3285 మంది విద్యార్థులు**

**విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు**

**పరీక్షా కేంద్రంలో సెల్ ఫోన్ నిషిద్ధం.... అనుమతి లేదు**

**కోదాడ,అనంతగిరి,మునగాల,**

**చిలుకూరు, నడిగూడెం మండలాల ఎంఈఓ సలీం షరీఫ్**



జనసముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి మార్చి 17 : కోదాడ డివిజన్ లోని కోదాడ, అనంతగిరి ,చిలుకూరు మునగాల ,నడిగూడెం, మండలాల్లో నేటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆ మండలాల విద్యాధికారి సలీం షరీఫ్ పేర్కొన్నారు. ఐదు మండలాల్లో 17 సెంటర్లలో మొత్తం 3285 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానునట్లు తెలిపారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 1715, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 1570 ఉన్నట్లు పేర్కొన్నారు. మండలాల వారీగా కోదాడ మండలంలో 17 ప్రభుత్వ పాఠశాలలు 26 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల నుండి 656 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి1442 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు.10 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో ఏడు ప్రభుత్వ పాఠశాలల నుండి 197 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో ప్రవేట్ పాఠశాలలు లేవని మొత్తం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులేనని వీరిలో సగం మంది త్రిపురవరం సెంటర్ లో మిగతావారు కోదాడ సెంటర్లలో పరీక్షకు హాజరు కానునట్లు తెలిపారు. నడిగూడెం మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలలు ఒక ప్రైవేట్ పాఠశాల ఉందని వీటిలో ప్రభుత్వ పాఠశాలల నుండి 310 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. నడిగూడెంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మునగాల మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలలు 4 ప్రైవేట్ పాఠశాలల ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలల నుండి 297 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి 54 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానునట్లు తెలిపారు. మునగాలలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చిలుకూరు మండలంలో ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు ఒకటి ప్రైవేట్ పాఠశాల ఉందని ప్రభుత్వ పాఠశాలల నుండి 255 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి 68 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. చిలుకూరు మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరిన్డెంట్, డిపార్ట్మెంట్ అధికారి ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ ను నియామకం చేసినట్టు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఎవరికీ సెల్ఫోన్ అనుమతి లేదని అధికారులకు కూడా సెల్ఫోన్ అనుమతి లేదని చెప్పారు విద్యార్థులు భయాందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.

## ఎస్‌బీఐలో భారీ ఆదాయాన్ని అందించే 5 పథకాలు.. త్వరలో రెండు స్కీమ్స్ క్లోజ్




దేశంలోని అతిపెద్ద రుణదాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అనేక పథకాల ద్వారా ప్రజలు సంపాదించడానికి అనేక అవకాశాలను అందిస్తుంది. బ్యాంక్ సాధారణ కస్టమర్లు, సీనియర్ సిటిజన్ల కోసం ఎస్‌బీఐ అమృత్ కలాష్, ఎస్‌బీఐ వీకేర్, ఎస్‌బీఐ గ్రీన్ డిపాజిట్, ఎస్‌బీఐ సర్వోత్తం వంటి విభిన్న ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకాలను అందిస్తోంది...%దేశంలోని అతిపెద్ద రుణదాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అనేక పథకాల ద్వారా ప్రజలు సంపాదించడానికి అనేక అవకాశాలను అందిస్తుంది. బ్యాంక్ సాధారణ కస్టమర్లు, సీనియర్ సిటిజన్ల కోసం ఎస్‌బీఐ అమృత్ కలాష్, ఎస్‌బీఐ వీకేర్, ఎస్‌బీఐ గ్రీన్ డిపాజిట్, ఎస్‌బీఐ సర్వోత్తం వంటి విభిన్న ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకాలను అందిస్తోంది. ఈ ప్రత్యేక డిపాజిట్లు పదవీకాలం, మొత్తం, పెట్టుబడిదారుడిపై ఆధారపడి ఉంటాయి. విశేషమేమిటంటే వీటిలో రెండు పథకాలు కూడా త్వరలో క్లోజ్ కాబోతున్నాయి. ఎస్‌బీఐ పథకాలు పెట్టుబడిదారులకు ఎలా, ఎంత ఆదాయాన్ని అందిస్తున్నాయో తెలుసుకుందాం ఎస్‌బీఐ అమృత్ కలాష్: సాధారణ ఎస్‌బీఐ ఫిక్స్‌డ్ డిపాజిట్ పోలిస్తే ఎస్‌బీఐ అమృత్ కలాష్ స్పెషల్ ఎఫ్‌డీ పెట్టుబడిదారులకు అధిక రాబడిని ఇస్తుంది. అమృత్ కలాష్‌లో పెట్టుబడి పెట్టడానికి చివరి తేదీ మార్చి 31, 2024. ఈ పథకం పెట్టుబడిదారులకు 7.10 శాతం రాబడిని ఇస్తుంది. అలాగే పథకం కాలవ్యవధి 400 రోజులు. సీనియర్ సిటిజన్లు ఈ పథకంలో 0.50 శాతం అంటే 7.60 శాతం ఎక్కువ రాబడిని పొందుతారు. ఈ పథకం 31 మార్చి 2024 వరకు చెల్లుబాటులో ఉంటుంది. ఎస్‌బీఐకి చెందిన వీకేర్ స్పెషల్ డిపాజిట్ స్కీమ్‌లో సీనియర్ సిటిజన్లు మాత్రమే పెట్టుబడి పెట్టగలరు. ఈ పథకంలో సీనియర్ సిటిజన్లు 5 నుండి 10 సంవత్సరాల కాలానికి అధిక రాబడిని పొందుతారు. %హాదీ× ఔవఝుతీవ%లో పెట్టుబడి పెట్టడానికి చివరి తేదీ మార్చి 31, 2024. ఎస్‌బీఐ సీనియర్ సిటిజన్లకు 0.50 శాతం ఎక్కువ రాబడిని ఇస్తోంది. రెగ్యులర్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు 7 రోజుల నుండి 10 సంవత్సరాల వరకు 3.50 శాతం, 7.50 శాతం మధ్య మారుతూ ఉంటాయి. ఎస్‌బీఐ వీకేఆర్ స్పెషల్ ఎఫ్‌డీపై బ్యాంక్ 7.50 శాతం రాబడిని ఇస్తుంది. ఎస్‌బీఐ గ్రీన్ రూపాయి టర్మ్ డిపాజిట్: గ్రీన్ డిపాజిట్ పథకం కింద సీనియర్ సిటిజన్లు 1111 రోజులు, 1777 రోజుల కాలవ్యవధిలో 7.15 శాతం రాబడిని పొందవచ్చు. 2222 రోజుల కాలానికి రిటైల్ డిపాజిట్లపై బ్యాంక్ 7.40 శాతం రాబడిని ఇస్తోంది. సాధారణ కస్టమర్‌లు 1111 రోజులు, 1777 రోజుల వ్యవధిలో 6.65 శాతం సంపాదించవచ్చు. 2222 రోజుల కాలవ్యవధికి రిటైల్ డిపాజిట్లపై బ్యాంక్ 6.40 శాతం ఆఫర్ చేస్తోంది. ఈ పథకం బ్రాంచ్ నెట్‌వర్క్ ద్వారా అందుబాటులో ఉంది. అలాగే త్వరలో యోనో (%హాచీూ%), ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు (%×చీదీ%) వంటి ఇతర డిజిటల్ ఛానెల్‌ల ద్వారా అందుబాటులో ఉంటుంది. ఎస్‌బీఐ ఉత్తమమైనది మైనర్లు, ఎన్‌ఆర్‌ఐలు ఎస్‌బీఐ బెస్ట్ టర్మ్ డిపాజిట్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టలేరు. ఎస్‌బీఐ బెస్ట్ ఫిక్స్‌డ్ డిపాజిట్ కింద, బ్యాంక్ రెండేళ్ల కాలవ్యవధికి 7.4 శాతం వడ్డీని అందిస్తుంది. ఏడాది కాలానికి వడ్డీ రేటు 7.10 శాతం. సీనియర్ సిటిజన్లకు 0.50 శాతం ఎక్కువ వడ్డీ లభిస్తుంది. సీనియర్ సిటిజన్లు రెండేళ్లలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 7.9 శాతం వడ్డీని పొందుతారు. వారు ఒక సంవత్సరం పాటు బ్యాంకులో 7.6 శాతం వడ్డీని పొందుతారు. రిటైల్ కస్టమర్ల కోసం కనీస డిపాజిట్ మొత్తం రూ. 15.01 లక్షలు, ఎస్‌బీఐ బెస్ట్ ఫిక్స్‌డ్ డిపాజిట్ కింద కనీస మొత్తం రూ. 2 కోట్ల వరకు ఉంటుంది. ఎస్‌బీఐ బెస్ట్ టర్మ్ డిపాజిట్ కింద బల్క్ డిపాజిట్లను బ్యాంక్ అనుమతించింది. డిపాజిట్ మొత్తం రూ. 2 కోట్ల నుంచి రూ. 5 కోట్ల మధ్య ఉంటుంది.ఎస్‌బిఐ యాన్యుటీ స్కీమ్‌లో ఒక్కసారి మాత్రమే పెట్టుబడి పెట్టాలి. ఆ తర్వాత కస్టమర్‌కు ప్రతి నెలా వడ్డీతో పాటు అసలు మొత్తం అందుకుంటారు. ఈ వడ్డీని ప్రతి మూడు నెలలకు ఒకసారి ఖాతాలో మిగిలి ఉన్న మొత్తంపై లెక్కించబడుతుంది. ఎస్‌బీఐ యాన్యుటీ పథకంలో పొందే వడ్డీ ఎఫ్‌డీకి సమానం. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

## దేశంలో ప్రతి సెకనుకు ఎంత డీజిల్ వాడుతున్నారో తెలుసా? నివేదికలు చూస్తే షాకవుతారు



దేశాన్ని కార్బన్ రహితంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారు. జీరో కార్బన్ ప్రయత్నాలలో భాగంగా దేశంలోని అనేక పెద్ద కంపెనీలు హైడ్రోజన్ ఇంధనంపై పనిచేస్తున్నాయి. అయితే దేశంలో ప్రతి సెకనుకు ఎంత డీజిల్ వినియోగిస్తారో తెలుసా? ఈ విషయం తెలిస్తే మీరు కూడా షాక్ అవుతారు. దేశంలో ప్రతి సెకనుకు డీజిల్ పొగగా మారుతోంది. వాస్తవానికి డీజిల్. దేశాన్ని కార్బన్ రహితంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారు. జీరో కార్బన్ ప్రయత్నాలలో భాగంగా దేశంలోని అనేక పెద్ద కంపెనీలు హైడ్రోజన్ ఇంధనంపై పనిచేస్తున్నాయి. అయితే దేశంలో ప్రతి సెకనుకు ఎంత డీజిల్ వినియోగిస్తారో తెలుసా? ఈ విషయం తెలిస్తే మీరు కూడా షాక్ అవుతారు. దేశంలో ప్రతి సెకనుకు 2700 లీటర్లకు పైగా డీజిల్ పొగగా మారుతోంది. వాస్తవానికి డీజిల్, పెట్రోల్ వినియోగం డేటాను ప్రభుత్వ జాతీయ గణాంకాల కార్యాలయం విడుదల చేసింది. ఇందులో కార్సిన్ వినియోగానికి సంబంధించిన నివేదికను కూడా సమర్పించారు. ప్రభుత్వం ఎలాంటి డేటాను సమర్పించిందో కూడా తెలుసుకుందాం. కిరోసిన్ వినియోగం 26 శాతం తగ్గింది: 2013-14, 2022-23 మధ్య సంవత్సర ప్రాతిపదికన దేశంలో కిరోసిన్ లేదా కిరోసిన్ నూనె వినియోగంలో 26% భారీ క్షీణత ఉంది. స్వచ్ఛ ఇంధనాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే ఇందుకు ప్రధాన కారణం. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ విడుదల చేసిన డేటా ఎనర్జీ స్టాటిస్టిక్స్ ఇండియా 2024 ప్రకారం.. దేశంలో ఇంధనంగా ఉపయోగించే కిరోసిన్ వినియోగంపై ఇటీవలి ఇంధన విధానాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. 2013-14 నుండి 2022-23 వరకు వార్షిక ప్రాతిపదికన కిరోసిన్ వినియోగం 25.78 శాతం తగ్గిందని డేటా చూపుతోంది. ఇందులో నిరంతర క్షీణత ఉంది.అన్ని పెట్రోలియం ఉత్పత్తులలో (డీజిల్) వినియోగం మునుపటి సంవత్సరంతో పోలిస్తే 2022-23లో 12.05 శాతం పెరిగిందని నివేదిక పేర్కొంది. మొత్తం ఇంధన వినియోగంలో డీజిల్ అత్యధికంగా 38.52 శాతం వాటాను కలిగి ఉంది. గతేడాదితో పోలిస్తే పెట్రోల్ వినియోగం 13.38 శాతం, పెట్ కోక్ వినియోగం 28.68 శాతం పెరిగింది. 2021-22లో డీజిల్ వినియోగం 7.66 కోట్ల టన్నులు. ఇది 2022-23లో 12.05 శాతం పెరిగి 8.59 కోట్ల టన్నులకు చేరుకుంది. అంటే దేశంలో ప్రతి సెకనుకు 2700 లీటర్లకు పైగా డీజిల్ వాడుతున్నారు.సహజ వాయువు డేటాసహజవాయువు వినియోగంలో కాలక్రమేణా హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయని నివేదిక పేర్కొంది. డేటా ప్రకారం.. 2022-23లో ఇంధన అవసరాల కోసం సహజ వాయువు వినియోగం 7.7 శాతం క్షీణించి 36,383 బిలియన్ క్యూబిక్ మీటర్లకు (బిసిఎం) చేరుకుంది. 2021-22లో ఇది 39,414 బిలియన్ క్యూబిక్ మీటర్లు. అదేవిధంగా ఇంధనేతర ప్రయోజనాల కోసం సహజ వాయువు వినియోగం 2021-22లో 22,077 %దీజవీ% నుండి 2022-23లో 22,319 %దీజవీ%కి 1.1 శాతం స్వల్ప పెరుగుదలతో పెరిగింది. విద్యుత్ వినియోగం ఎరువుల పరిశ్రమలో సహజవాయువు గరిష్ట వినియోగం 32.35 శాతంగా ఉందని నివేదిక పేర్కొంది. దీని తర్వాత రోడ్డు రవాణాతో సహా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (20.06 శాతం) ఉంది. 2012-13లో అంచనా వేసిన విద్యుత్ వినియోగం 8,24,301 గిగావాట్ అవర్ (జిడబ్ల్యుహెచ్) నుంచి 2021-22లో 12,96,300 గిగావాట్లకు పెరిగిందని నివేదిక పేర్కొంది. వార్షిక ప్రాతిపదికన ఇది 5.16 శాతం పెరిగింది. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

## టీఎం ఫాస్టాగ్ ఉందా..? ఫాస్టాగ్ మూసేయాలంటే ఈ టిప్స్ పాటించాల్సిందే




పేటీఎం పేమెంట్ బ్యాంక్ జారీ చేసిన ఫాస్టాగ్ వినియోగంపై తన వైఖరిని స్పష్టం చేసింది . దీని ప్రకారం వినియోగదారులు తమ వ్యాలెట్‌లో అందుబాటులో ఉన్న బ్యాలెన్స్ వరకు ఎనేబుల్ చేసిన టోల్, పార్కింగ్ వ్యాపారుల వద్ద చెల్లించడానికి ఫాస్టాగ్‌ను ఉపయోగించవచ్చు. అయితే పేటీఎం ఫాస్టాగ్స్‌లో టాప్‌అప్‌లు మాత్రం అందుబాటులోఉండవు. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ జారీ చేసిన పాత ఫాస్టాగ్ నుంచి మరొక బ్యాంక్ నుండి పొందినా కొత్త ఫాస్టాగ్‌కు క్రెడిట్ బ్యాలెన్స్ బదిలీ ఫీచర్ అందుబాటులో లేదు. పేటీఎంపై ఆర్‌బీఐ తీసుకున్న చర్యలు అమల్లోకి వచ్చిన విషయం విధితమే. ముఖ్యంగా మార్చి 15 నుంచి కొత్త డిపాజిట్ల అంగీకార గడువు అమలులోకి వచ్చినందున పేటిఎమ్ పేమెంట్స్ బ్యాంక్ కస్టమర్లు తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానాల సమితిని విడుదల చేసింది. ఈ ఎఫ్ఏక్యూలు పేటీఎం బ్యాంక్ వెబ్ సైట్లో ప్రచురించారు. అలాగే పేటీఎం పేమెంట్ బ్యాంక్ జారీ చేసిన ఫాస్టాగ్ వినియోగంపై తన వైఖరిని స్పష్టం చేసింది . దీని ప్రకారం వినియోగదారులు తమ వ్యాలెట్‌లో అందుబాటులో ఉన్న బ్యాలెన్స్ వరకు ఎనేబుల్ చేసిన టోల్, పార్కింగ్ వ్యాపారుల వద్ద చెల్లించడానికి ఫాస్టాగ్‌ను ఉపయోగించవచ్చు. అయితే పేటీఎం ఫాస్టాగ్స్‌లో టాప్‌అప్‌లు మాత్రం అందుబాటులోఉండవు. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ జారీ చేసిన పాత ఫాస్టాగ్ నుంచి మరొక బ్యాంక్ నుండి పొందినా కొత్త ఫాస్టాగ్‌కు క్రెడిట్ బ్యాలెన్స్ బదిలీ ఫీచర్ అందుబాటులో లేదు. ఈ నేపథ్యంలో పేటీఎం ఫాస్టాగ్‌ను ఎలా మూసేయాలో? తెలుసుకుందాం. పేటీఎం ఫాస్టాగ్ మూసేయడానికి సూచనలుపేటీఎం యాప్‌ను తెరిచి సెర్చ్ మెనూలో "ఫాస్ట్ ట్యాగ్ నిర్వహణను ఎంచుకోవాలి. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫాస్టాగ్‌కు లింక్ చేయబడిన అన్ని వాహనాల జాబితా వస్తుంది. ఇప్పుడు ఆ పేజీకు సంబంధించిన కుడి ఎగువ విభాగంలో "క్లోజ్ ఫాస్ట్యాగ్ ఎంపిక"ని ఎంచుకోవాలి.ఫాస్ట్ ట్యాగ్ మూసేయాలనుకునే వాహనాన్ని ఎంచుకోవాలి.అనంతరం ప్రొసీడ్‌పై క్లిక్ చేయాలి. కన్ఫర్మేషన్ మెసేజ్ స్క్రీన్‌పై బ్లింక్ అవుతుంది. ఇప్పుడు మీ ఫాస్టాగ్ 5-7 పని దినాలలో మూసివేస్తారు.అమల్లోకి కొత్త నిబంధనలు పేటీటం పేమెంట్స్ బ్యాంక్ ప్రస్తుతం ఉన్న బ్యాలెన్స్‌ల నుంచి నిధులను ఉపసంహరించుకోవడంపై ఎలాంటి పరిమితులు లేవని తెలిపింది. ఖాతాలు, వ్యాలెట్స్‌లో ఇప్పటికే ఉన్న బ్యాలెన్స్‌లు సురక్షితంగా ఉన్నాయని ఆర్బీఐ పేర్కొన్న నేపథ్యంలో డిపాజిట్ చేసిన నిధుల భద్రతకు సంబంధించిన ఆందోళనలను తగ్గిస్తుంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి సంబంధించిన ప్రాముఖ్యతను నిపుణులు సూచిస్తున్నప్పటికీ పేటీఎంలో ఉన్న నగదు సురక్షితంగా ఉంది. అయితే వీలైనంత త్వరగా మన సొమ్మును విత్‌డ్రా చేసుకోవడం ఉత్తమమని నిపుణుల వాదన. ముఖ్యంగా బ్యాంకింగ్ నిబంధనలకు అనుగుణంగా సొమ్ముపై పూర్తి బాధ్యత ఖాతాదారుడికే ఉంటుంది. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి



## వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఏసిఎస్ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామ వాస్తవ్యులు పొగాకు సత్యనారాయణ-చంద్రకళ గార్ల కుమారుడు నిఖిల్-స్వప్నల వివాహం చంద్రారెడ్డి గార్డెన్స్ గుమ్మడిదలలో జరిగింది.ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఏసిఎస్ చైర్మెన్ మెట్టు శ్రీనివాసరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మెట్టు మోహన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కడారి మహేష్,ఆమిదాల రవి గౌడ్,వంగూరి జంగయ్య యాదవ్,శివ కుమార్ యాదవ్, పొగాకు సంతోష్,పొగాకు శ్రీనివాస్, మెట్టు శ్రీకాంత్ రెడ్డి, నెమరగోముల గణేష్,సాయి గౌడ్,శంకర్ యాదవ్,జగదీష్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి చేయడమే మా లక్ష్యం

### రాఘవేంద్రరెడ్డికి ఓటు వేస్తే బాలనాగిరెడ్డికి ఓటు వేసినట్లే.. తిక్కరెడ్డి, నవీన్ కుమార్..

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడుబూరు : మంత్రాలయం నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ను తిక్క రెడ్డికి లేదా నవీన్ కుమార్ కు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు అనంతరం మంత్రాలయంలో నవీన్ కుమార్ నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు అనంతరం తిక్కరెడ్డి. నవీన్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి అవగాహన లేని వ్యక్తికి టికెట్ కేటాయించడం బాధాకరమన్నారు. రాఘవేంద్ర రెడ్డికి ఓటు వేస్తే బాలనాగిరెడ్డికి ఓటు వేసినట్లే అని నియోజకవర్గ ప్రజలు గమనించాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని అర్నిశలు ప్రజల కోసం కష్టపడే తిక్క రెడ్డిని టికెట్ కేటాయించాలని లేదా బిఎస్ నవీన్ కుమార్ కు కేటాయించాలని వారు విలేకరుల సమావేశంలో అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారితో టికెట్ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేయమని తెలియజేయడం జరిగిందని అందుకు బాబు గారు స్థానికులంగా స్పందించి టికెట్ విషయంపై పూర్తిగా తిక్క రెడ్డికి లేదా నవీన్ కుమార్ కు సహకరిస్తారని చంద్రబాబు హామీ ఇచ్చారని వారన్నారు

## పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: కౌన్సిలర్ ముత్యంరాజ్



జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చి 17: ఈనెల 18 నుంచి జరగే 10తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఐదో వార్డ్ వార్డ్ కౌన్సిలర్ ముత్యం రాజు డిమాండ్ చేశారు.అలాగే పదవ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్, సీసీ కెమెరా ఏర్పాటు, టెంటు తాగునీటి సౌకర్యం కల్పించాలని, ర్యాంకుల కోసం కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్డదారులు తొక్కే అవకాశం ఉందని అధికారులు వాటికి అడ్డుకట్ట వేయాలని విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఐపీఓలో పెట్టుబడులు పెడుతున్నారా? ముందు వీటి గురించి తెలుసుకోండి.. లేకుంటే ఇబ్బందే




ఇటీవల కాలంలో ఎక్కువశాతం మంది ఇనీషియల్ పబ్లిక ఆఫరింగ్స్(ఐపీఓ)లపై పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నారు. వాస్తవానికి ఇది ఒక ఉత్తేజకరమైన అవకాశంగా అందరికీ కనిపిస్తుంది. కానీ దాని లోతుపాట్లు తెలుసుకోకుండా దానిలో దిగితే ఇబ్బందులు ఎదురవ్వడంతో పాటు నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే ఐపీలో పెట్టుబడులు పెట్టే ముందు వాటిపై అధ్యయనం చేయడం అవసరం. ఇటీవల కాలంలో ఎక్కువశాతం మంది ఇనీషియల్ పబ్లిక ఆఫరింగ్స్(ఐపీఓ)లపై పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నారు. వాస్తవానికి ఇది ఒక ఉత్తేజకరమైన అవకాశంగా అందరికీ కనిపిస్తుంది. కానీ దాని లోతుపాట్లు తెలుసుకోకుండా దానిలో దిగితే ఇబ్బందులు ఎదురవ్వడంతో పాటు నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే ఐపీలో పెట్టుబడులు పెట్టే ముందు వాటిపై అధ్యయనం చేయడం అవసరం. వాటి గురించి అవగాహన పొందడం ముఖ్యం. మీ విధానం వ్యూహాత్మకంగా ఉండటం కూడా ప్రధానమే. మీరు కనుక ఈ ఐపీఓలో పెట్టుబడులు పెట్టాలని భావిస్తుంటే.. ఈ కథనాన్ని మిస్ కాకండి. దీనిలో ఐపీఓ పెట్టుబడి ముందు తెలుసుకోవాల్సిన ప్రధాన అంశాలను మీకు పరిచయం చేస్తున్నాం. కంపెనీ ఫండమెంటల్స్ తనిఖీ చేయండి.. పెట్టుబడి పెట్టడానికి ముందు, ఆ కంపెనీ ఆర్థిక ఆరోగ్యం, వ్యాపార నమూనా, వృద్ధి అవకాశాలను పూర్తిగా పరిశోధించాలి. మంచి పునాదిని నిర్ధారించడానికి దాని ఆదాయ ప్రవాహాలు, లాభదాయకత వంటి మార్కెట్ స్థానాలను అంచనా వేయండి. ఐపీఓ ఉద్దేశం ఏమిటి?.. కంపెనీ పబ్లిక్‌గా ఎందుకు వెళుతుందో అర్థం చేసుకోవాలి. ఇది విస్తరణ, రుణ చెల్లింపు లేదా ఇతర కారణాల కోసం అయినా, ప్రయోజనంపై స్పష్టత కంపెనీ ప్రణాళికలపై అంతర్దృష్టులను అందిస్తుంది.పరిశ్రమ, మార్కెట్ పరిస్థితులపై పరిశోధన.. ప్రస్తుత ఆర్థిక వాతావరణం, పరిశ్రమల పోకడలను పరిగణించండి. మార్కెట్ పరిస్థితులపై సమగ్ర అవగాహన ఐపీఓ సంభావ్య విజయాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుంది.రిస్క్ అసెస్‌మెంట్.. కంపెనీకి పరిశ్రమతో సంబంధం ఉన్న నష్టాలను గుర్తించండి. మూల్యాంకనం చేయండి. సమాచార ప్రమాద అంచనాలను చేయడానికి పోటీ, నియంత్రణ సవాళ్లు, మార్కెట్ అస్థిరత వంటి అంశాలను విశ్లేషించండి.ఆర్థిక పనితీరు అంచనా.. ఆదాయ వృద్ధి, లాభాల మార్జిన్లు, రుణ స్థాయిలతో సహా కంపెనీ ఆర్థిక నివేదికలను పరిశీలించండి. ఒక బలమైన ఆర్థిక ట్రాక్ రికార్డ్ పెట్టుబడిదారులకు రాబడిని ఉత్పత్తి చేయగల కంపెనీ సామర్థ్యాన్ని సూచిస్తుంది. రాబడిని ఉపయోగించండి.







## గుమ్మడికాయ కొట్టేశాడు..

విజయ్ దేవరకొండ, మృణాల్‌ఠాకూర్ జంటగా పరశు రామ్ పెట్ల దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్న 'ఫ్యామిలీస్టార్' చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. మూవీ టీమ్ గుమ్మడికాయ కూడా కొట్టేశారు. నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తి చేసి ఏప్రిల్ 5న సినిమాను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అన్ని వర్గాలవారికీ నచ్చే వినోదభరితచిత్రంగా దర్శకుడు పరుశురామ్ పెట్ల ఈ చిత్రాన్ని తెరకెక్కించారని, ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయని, ఈ సమ్మర్ బ్లాక్‌బాస్టర్‌గా 'ఫ్యామిలీస్టార్' నిలవడం ఖాయమని దిల్‌రాజు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: కేయూ మోహనన్, సంగీతం: గోపీసుందర్.

## స్ఫూర్తిని కలిగించేలా డోంట్ వర్రీ చిచ్చా..

విశాల్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'రత్నం'. హరి దర్శకత్వం వహిస్తున్నారు. కార్తికేయన్ సంతానం నిర్మాత. ప్రియాభవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. యువతలో జోష్‌తో పాటు స్ఫూర్తిని కలిగించేలా డోంట్ వర్రీ చిచ్చా..

విశాల్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'రత్నం'. హరి దర్శకత్వం వహిస్తున్నారు. కార్తికేయన్ సంతానం నిర్మాత. ప్రియాభవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి 'డోంట్ వర్రీ చిచ్చా..' అనే పాటను విడుదల చేశారు. ఈ పాటకు దేవిశ్రీప్రసాద్ బాణీలు అందించడంతో పాటు స్వయంగా ఆలపించారు. శ్రీమణి సాహిత్యాన్నందించారు. యువతలో జోష్‌తో పాటు స్ఫూర్తిని కలిగించే గీతమిదని, చక్కటి ఫిలాసఫీతో కూడుకొని ఉంటుందని విశాల్ తెలిపారు. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఏప్రిల్ 26న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నామని నిర్మాత చెప్పారు.

## అమ్మే.. నా ధైర్యం

బాలీవుడ్ నటి సారా అలీఖాన్ కెరీర్‌లో ఒక్కో అడుగూ జాగ్రత్తగా వేస్తూ ముందుకు వెళ్తున్నది. ఆమె నటించిన 'మర్డర్ ముబారక్' సినిమా ఓటీటీలో మంచి హిట్ సాధించింది. తాజాగా ఆమె 'యే వతన్ మేరే వతన్' చిత్రంలో నటిస్తున్నది. నటుడు సైఫ్ అలీఖాన్, అమృతా సింగ్ ముద్దుల కూతురు సారా బాల్యం ఆడిందే ఆటగా ఏం సాగలేదు. సైఫ్, అమృత విడిపోవడంతో ఆమె తల్లి దగ్గరే ఎక్కువగా పెరిగింది. 'నా ధైర్యం మా అమ్మే! సింగిల్ మదర్‌కు ఎన్నో సవాళ్లు ఉంటాయి. వాటిని అమ్మ అధిగమించి, నన్ను పెంచిన తీరు అబ్బురమనిపిస్తుంటుంది. అమ్మ పెంపకంలో నేను ఇండిపెండెంట్‌గా పెరిగాను. మన కోసం ఎవరో వచ్చి, ఏదో చేస్తారని అనుకోవద్దని చిన్నప్పుడే అర్థమైంది. నా ధైర్యానికి కారణం అమ్మే!' అని చెప్పుకొచ్చింది సారా. పరిస్థితులకు తగ్గట్టుగా ఉండగలగడం చెప్పినంత తేలిక కాదంటుందామె. 'చాలాసార్లు మనం అనుకున్నట్టుగా ఏదీ జరగకపోవచ్చు. అలాంటప్పుడు చాలా కోపం, చిరాకు కలుగుతాయి. కానీ, ఒక సమస్యను మనం చూసే కోణాన్ని బట్టి దాని పరిష్కారం ఉంటుంది. ఆ పరిస్థితులను అర్థం చేసుకునే శక్తియుక్తులు అమ్మ దగ్గరే నేర్చుకున్నాను' అంటుంది సారా అలీఖాన్.

## ప్రేమ సమస్యల్ని పరిష్కరించే లవ్‌గురు



'95శాతం మందికి లవ్‌ప్రాబ్లమ్స్ ఉంటాయి. ముఖ్యంగా అబ్బాయిలకు. ఈ 'లవ్ గురు' సినిమా చూస్తే అమ్మాయిలను ఎలా హ్యాండిల్ చేయాలో అబ్బాయిలకు తెలుస్తుంది. నేను లవ్ గురులా సలహాలిస్తా.' అంటున్నారు విజయ్ ఆంటోనీ. ఆయన హీరోగా నటించి, నిర్మించిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'లవ్ గురు'. మృణాళిని రవి కథానాయిక. వినాయక్ వైద్యనాథన్ దర్శకుడు. రంజాన్ కానుకగా ఏప్రిల్ 11న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో విజయ్ ఆంటోనీ మాట్లాడారు. ' ఇందులో నేను కూడా లీల అనే అమ్మాయితో సమస్యలను ఎదుర్కొంటాను. వాటి నుంచి ఎలా బయటపడ్డానన్నది ఫన్నీగా ఉంటుంది. స్క్రిప్ట్ ఈ సినిమాకు ప్రధాన బలం. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 600 థియేటర్లలో విడుదల చేస్తున్నాం.' అని చెప్పారు విజయ్ ఆంటోనీ. 'బిచ్చగాడు'లా 'లవ్‌గురు' కూడా విజయ్ ఆంటోనీ కెరీర్‌లో నిలిచిపోయే సినిమా అవుతుందని దర్శకుడు నమ్మకం వ్యక్తం చేశారు. ఇందులో లీల అనే పాత్ర చేశానని, ఈ పాత్ర కోసం ట్రైనింగ్ కూడా తీసుకున్నానని, ఈ సినిమా తర్వాత విజయ్ ఇమేజ్ మారుతుందని, సంగీతం, సినిమాటోగ్రఫీ హైలైట్‌గా నిలుస్తాయని హీరోయిన్ మృణాలిని రవి తెలిపారు. ఇంకా రచయిత భాష్యశ్రీ కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: ఫరుక్ జె.భాష, సంగీతం: భరత్ ధనశేఖర్,

## బ్లాక్ బస్టర్ కాంబో రిపీట్.. 'కార్తికేయ 3'పై అప్‌డేట్ ఇచ్చిన నిఖిల్

2022లో వచ్చిన 'కార్తికేయ 2' సినిమాతో పాన్ ఇండియా లెవెల్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ . చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రం దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ సూపర్‌హిట్ అందుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా వచ్చిన రెండు ఏండ్ల తర్వాత నిఖిల్, చందుల కాంబో రిపీట్ కాబోతుంది. తాజాగా కార్తికేయ 3కు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. ఈ ప్రాజెక్ట్‌పై నిఖిల్ సిద్దార్థ ఎక్స్ వేదికగా ప్రకటిస్తూ.. సరికొత్త సాహసాన్ని వెతికే పనిలో డాక్టర్ కార్తికేయ నిమగ్నమయ్యారు. త్వరలో రానున్నాం అంటూ నిఖిల్ రాసుకోచ్చాడు. ఇక ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతుండగా.. 'కార్తికేయ 2'తో పోలిస్తే ఇది భారీ బడ్జెట్‌తో రూపొందించనున్నట్లు టాక్.



## వేసవి బరిలో గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి



ఇటీవలే 'గామి' వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు యువ హీరో విశ్వక్‌సేన్. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి కృష్ణచైతన్య దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. మే 17న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. దర్శకుడు మాట్లాడుతూ.. '1960దశకంలో గోదావరి జిల్లాల్లో చీకటి ప్రపంచం నుంచి ఓ సామాన్యుడు అసామాన్యుడిగా ఎదిగిన వైనాన్ని ఈ సినిమాలో చూపిస్తున్నాం. విశ్వక్‌సేన్ పాత్ర పవర్‌ఫుల్‌గా ఉంటుంది. యువన్‌శంకర్ రాజా సంగీతం ప్రధానాకర్షణగా నిలుస్తుంది. ఆనాటి వాతావరణాన్ని కళ్లకుకట్టినట్లుగా ఆవిష్కరిస్తూ ప్రేక్షకులకు కొత్త అనుభూతినందిస్తుంది' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: అనిత్ మాదాడి, ప్రొడక్షన్ డిజైనర్: గాంధీ నడికుడికర్, దర్శకత్వం: కృష్ణచైతన్య.